**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 09.08.2026** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. వలస పాలన కాలం నాటి చట్టాల స్థానంలో తీసుకొచ్చిన మూడు కొత్త నేర చట్టాలు - సాంకేతికత, కాలపరిమితి, విశ్వాసం అనే మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి ఉన్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
2. మద్రాస్, కలకత్తా, మధ్యప్రదేశ్, కర్ణాటక హైకోర్టులకు 30 మంది న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
3. అస్సాంలో వరద పరిస్థితి ఇంకా గడ్డుగానే ఉంది. వరదల కారణంగా మృతుల సంఖ్య 99కి చేరింది.
4. భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అశ్మితా చలిహా - కొరియా మాస్టర్స్ 2026 టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.

…………………………………………………………

**PM MODI - US VP VANCE**

భారత్-అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కీలక రంగాల్లో మరింత బలోపేతం చేసే మార్గాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చర్చించారు. నిన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. వాణిజ్యం, రక్షణ, కీలక, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఇంధన భద్రత, కీలక ఖనిజాల రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలన్న తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు.

….NSD

**HAR GHAR TIRANGA**

'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఈ రోజు నుంచి ప్రారంభమై ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు దేశభక్తి, జాతీయ సమైక్యత, భారత సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. భారత జాతీయ గీతం 'వందే మాతరం' 150వ వార్షికోత్సవంతో ఈ కార్యక్రమం కలిసి వస్తోంది. జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని కలిపి దేశభక్తిని చాటే ప్రత్యేక వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా సామూహికంగా 'వందే మాతరం' గానం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 200కు పైగా భారత రాయబార కార్యాలయాలు, హైకమిషన్లు, కాన్సులేట్లు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నాయి.

....NSD

**PM-QUIT INDIA**

క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమం ద్వారా ఒక సందేశాన్ని ఇస్తూ మోదీ.. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారి ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంతో స్ఫూర్తి పొందిన క్విట్ ఇండియా పిలుపు.. భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న భారత ప్రజల అచంచలమైన సంకల్పాన్ని క్విట్ ఇండియా ఉద్యమం ప్రతిబింబించిందని అన్నారు.

....NSD

**న్యాయమూర్తుల నియామకం**

మద్రాస్, కలకత్తా, మధ్యప్రదేశ్, కర్ణాటక హైకోర్టులకు 30 మంది న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం నియామకాల్లో 20 మంది

న్యాయవాదులు, 10 మంది న్యాయాధికారులు ఉన్నారని, న్యాయశాఖ జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొంది. మొత్తం 30 మందిలో 15 మంది మద్రాస్ హైకోర్టుకు, 8 మంది కలకత్తా హైకోర్టుకు, 6 గురు కర్ణాటక హైకోర్టుకు, ఒకరు మధ్యప్రదేశ్ హైకోర్టుకు నియమితులయ్యారు. భారత రాష్ట్రపతి.. భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు కొలీజియంతో సంప్రదించి ఈ నియమకాలను చేపట్టారు.

....NSD

**జార్ఖండ్**

జార్ఖండ్‌లో JPSC, JSSC నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు ఈ రోజు రాంచీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో మరో విడత చర్చలు జరపనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కమిటీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో సమావేశమై, విద్యార్థులతో జరిగిన తొలి విడత చర్చల్లో సాధించిన పురోగతిని ఆయనకు వివరించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు.

....NSD

**అమర్‌నాథ్ యాత్ర**

జమ్మూకశ్మీర్‌లో వార్షిక అమర్‌నాథ్ యాత్రను ఈ  రోజు నుంచి తాత్కాలికంగా నిలిపివేశారు. ఇటీవల కురిసిన వర్షాలు, యాత్ర మార్గాల్లో మరమ్మతు పనులు, రానున్న కొన్ని రోజుల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉండటంతో పహల్గామ్, బాల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. యాత్ర మార్గాల పరిస్థితితో పాటు భారత వాతావరణ శాఖ జారీ చేసిన వాతావరణ సూచనలను పరిగణనలోకి తీసుకుని యాత్రను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.

....NSD

**ఐఎండీ**

ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ అక్కడ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌తో పాటు ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాఖండ్‌లోని పలు జిల్లాల్లో రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

ఇదిలా ఉండగా, ఒడిశాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తాజా అల్పపీడన వ్యవస్థ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

....NSD

**BRIDGE-WORLD**

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అశ్మితా చలిహా - కొరియా మాస్టర్స్ 2026 టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. మహిళల సింగిల్స్ ఫైనల్లో చైనాకు చెందిన హాన్ కియాన్‌షీ పై - అశ్మితా 14-21, 21-14, 21-14 తో విజయం సాధించారు.

**<><><>**

చైనాలోని హెఫెయ్‌లో జరుగుతున్న తొమ్మిదో వరల్డ్ బ్రిడ్జ్ ఫెడరేషన్ యూత్ ట్రాన్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్స్ లో అండర్-31 పెయిర్స్ విభాగంలో భారత క్రీడాకారులు సాగ్నిక్ రాయ్, సాయంతన్ కుషారి స్వర్ణ పతకం సాధించారు.

**DAY AMIT SHAH PUDUCHERRY**

మోదీ ప్రభుత్వం - వలస పాలన కాలం నాటి చట్టాల స్థానంలో తీసుకొచ్చిన మూడు కొత్త నేర చట్టాలు - సాంకేతికత, కాలపరిమితి, విశ్వాసం అనే మూడు ముఖ్యమైన స్తంభాలపై

ఆధారపడి ఉన్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. మరింత సాంకేతికత ఆధారిత, కాలపరిమితితో కూడిన న్యాయ వ్యవస్థ ద్వారా పౌరులకు సత్వర న్యాయం అందించడమే ఈ కొత్త చట్టాల ముఖ్య ఉద్దేశ్యమని అమిత్ షా చెప్పారు. పుదుచ్చేరిలోని గోరిమేడు పోలీస్ ట్రైనింగ్ స్కూల్ మైదానంలో జరిగిన రాష్ట్రపతి పోలీస్ కలర్ ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పుదుచ్చేరి పోలీసులను అభినందించిన అమిత్ షా.. రాష్ట్రపతి పోలీస్ కలర్ అందుకోవడం క్రమశిక్షణ కలిగిన ఏ పోలీసు బలగానికైనా అత్యంత గర్వకారణమైన సందర్భాల్లో ఒకటని అన్నారు.

పుదుచ్చేరి పోలీసు బలగంలో 5 వేల మందికి లోపే సిబ్బంది ఉన్నప్పటికీ.. ఆధ్యాత్మిక వారసత్వం కలిగిన కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిని రక్షించడం, అంతర్గత భద్రతను కాపాడటం, దాని గౌరవం, ప్రతిష్ఠను పరిరక్షించడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

**బైట్ ..........**

ఇదిలా ఉండగా, ఈ రోజు పుదుచ్చేరిలోని 'హర్ ఘర్ తిరంగా' యాత్రను కేంద్ర హోం మంత్రి అమిత్ షా జెండా ఊపి ప్రారంభించనున్నారు.

....NSD

**NT. ASSAM-FLOOD**

అస్సాంలో వరద పరిస్థితి ఇంకా గడ్డుగానే ఉంది. వరదల కారణంగా మృతుల సంఖ్య 99కి చేరింది. లక్షా 47 వేల మందికి పైగా ప్రజలు ఇప్పటికీ వరదల ప్రభావంలో ఉన్నట్లు అధికారిక బులెటిన్ తెలిపింది. సోనిత్‌పూర్, నాగావ్, గోలాఘాట్, శివసాగర్, హోజాయ్, దర్రాంగ్, జోర్హాట్, ధేమాజీ, చరాయ్‌దేవ్, కార్బీ ఆంగ్లాంగ్, లఖింపూర్, బిశ్వనాథ్ జిల్లాల్లో వరద ప్రభావం కొనసాగుతోంది.

మొత్తం లక్షా 47 వేల 376 మంది ప్రజలు వరదల బారిన పడగా, గోలాఘాట్ జిల్లాలో పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉంది. ప్రభుత్వం 53 సహాయ శిబిరాలను నిర్వహిస్తోంది. వీటిలో వరదల కారణంగా నిరాశ్రయులైన 8 వేల 568 మందికి ఆశ్రయం కల్పించారు. మరో 41 సహాయ పంపిణీ కేంద్రాలు కూడా పనిచేస్తున్నాయి.

....NSD

**AKASHVANI** **BIMAL:: SUMIT**
**NEWS SERVICES DIVISION**
**ENGLISH - 1005 HRS** **09.08.2026**

THIS IS AKASHVANI;
THE NEWS READ BY:**SAIRA MUJTABA.**
**(SIGNATURE TUNE)**
**<><><>**

Prime Minister Narendra Modi and US Vice President JD Vance discussed ways to further deepen India-US Comprehensive Global Strategic Partnership across key areas. Mr. Modi received a phone call from Vice President Vance yesterday. In a social media post, Mr Modi said, they noted the sustained momentum in the high-level engagements and reaffirmed their commitment to further strengthening cooperation in trade, defence, critical and emerging technologies, energy security and critical minerals. Both leaders also exchanged views on regional and global developments of mutual interest.

**<><><>**

The Har Ghar Tiranga campaign will begin today, and will run through 17th of this month. The initiative is aimed at encouraging citizens to hoist the National Flag and participate in activities celebrating patriotism, national unity and India's cultural heritage. This year's campaign holds special significance as it coincides with the 150th anniversary of India's National Song, "Vande Mataram," bringing together the National Flag and the National Song in a unique celebration of patriotism. As part of the celebrations, mass singing of Vande Mataram will be organised across the country.

More than 200 Indian Embassies, High Commissions and Consulates will organise a series of events to mark the campaign.

**<><><>**

Union Home Minister Amit Shah will flag off Har Ghar Tiranga Yatra at Muruga Theatre Signal in Puducherry today. Mr. Shah who is on a two-day official visit arrived in the Union Territory last night.

**<><><>**

Prime Minister Narendra Modi today paid tribute to all those who participated in the Quit India Movement. In a social media post, Mr Modi said their courage will always remain an inspiration for every Indian. The Prime Minister said, inspired by the

leadership of Mahatma Gandhi, the clarion call of Quit India infused new energy into India’s freedom struggle and reflected the unwavering determination of the people to break free from colonial rule.

**<><><>**

The Centre has notified the appointment of 30 judges for High Courts of Madras, Calcutta, Madhya Pradesh, and Karnataka with Madras High Court receiving the largest share of new appointees. According to a notification issued by the Ministry of Law and Justice, the appointments include 20 advocates and 10 judicial officers. Of the total, 15 judges have been appointed to the Madras High Court, eight to the Calcutta High Court, six to the Karnataka High Court and one to the Madhya Pradesh High Court. The appointments were made by the President in consultation with the Chief Justice of India and the Supreme Court Collegium.

**<><><>**

Jharkhand students protesting against alleged irregularities in JPSC and JSSC recruitment examinations will hold another round of talks with the representatives of state government in Ranchi today. The next round of talks between the Jharkhand government and representatives of protesting students is scheduled for around noon today. The government panel held a meeting with Chief Minister Hemant Soren and briefed him on the progress made during the first round of dialogue with the students.The students have said that their movement will continue until concrete action is taken on their demands.

**<><><>**

In Jammu and Kashmir, annual Amarnath Yatra will remain suspended on both Pahalgam and Baltal routes from today due to recent rains, repair work of pilgrimage tracks and forecast of adverse weather conditions over the next few days. The decision to temporarily halt the yatra has been taken keeping in view the condition of the tracks as well as the weather forecast issued by India Meteorological Department.

**<><><>**

The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall over Uttarakhand and Chhattisgarh today. The IMD forecast heavy rainfall over Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab, Uttar Pradesh, Bihar, Rajasthan, Jharkhand, Madhya Pradesh and parts of North East India today.

Meteorological Department has issued a warning of heavy to very heavy rainfall in several districts of Uttarakhand over the next 48 hours.

Odisha is witnessing another spell of widespread rain, with a fresh low-pressure system over the Bay of Bengal triggering heavy to very heavy rainfall in several parts of the state.

**<><><>**

Indian shuttler Ashmita Chaliha produced a superb comeback to win the Korea Masters 2026, beating China's Han Qian Xi in the women's singles final this morning. The Assam shuttler recovered from losing the opening game to prevail 14-21, 21-14, 21-14 in 53 minutes and claim her first BWF title.

**<><><>**

India's Sagnik Roy and Sayantan Kushari clinched the gold medal in the Under-

31 Pairs at the 9th World Bridge Federation Youth Transnational Championships in Hefei, China.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**
**(SIGNATURE TUNE)**

**<><><>**

**SANJIO :: LAXMI DP-I 09.08.2026**

**DAY AMIT SHAH PUDUCHERRY**

Union Home Minister Amit Shah said that the three new criminal laws introduced by the Modi Government, replacing the colonial-era laws, are based on three important pillars - technology, timeline and trust. Mr Shah He said the objective of the new criminal laws is to ensure justice to citizens through a system that is more technology-driven and time-bound. The Home Minister was participating in the presentation ceremony of the President's Police Colour to the Puducherry Police at the Police Training School ground in Gorimedu. Later today, he will flag off a Har Ghar Tiranga Yatra at Muruga Theatre Signal in Puducherry.

Congratulating the Puducherry Police, Mr. Amit Shah said that receiving the President's Police Colour is one of the most glorious moments in the life of any disciplined police force. He said that although the Puducherry Police has a strength of less than 5,000 personnel, it is entrusted with protecting Puducherry, maintaining its internal security and safeguarding the honour and dignity of the Union Territory, which has a rich spiritual heritage.

With this historic recognition of President's Police Colour, Puducherry has become the 18th State/Union Territory in the country to be bestowed with this highest honour conferred upon a police force.

Puducherry Lieutenant Governor K. Kailashnathan, Chief Minister N. Rangasamy, Home Minister A. Namassivayam and Director General of Police Shalini Singh were also present on the occasion.

**<>Bibin S Nath/Puducherry/MAIL/1051**

**SJA NP-I 08.08.2026**

**NT. ASSAM-FLOOD**

The flood situation in Assam remained grim, with the toll reaching 99 as one more death was reported and over 1.47 lakh people still affected, an official bulletin said today. The Assam Disaster Management Authority (ASDMA) bulletin said the latest fatality was reported from Golaghat district. The bulletin said 12 districts of Sonitpur, Nagaon, Golaghat, Sivasagar, Hojai, Darrang, Jorhat, Dhemaji, Charaideo, Karbi Anglong, Lakhimpur and Biswanath remained affected by the deluge.

The number of affected population was at 1,47,376, with Golaghat being the worst-hit as 61,735 people continued to reel under the deluge, followed by Sivasagar (43,492) and Jorhat (24,283). The administration is operating 53 relief camps, sheltering 8,568 displaced people. Another 41 relief distribution centres are also functional. A crop area of 10,599.89 hectares remained submerged, said official bulletin.

**<><><>SJA/PTI/2238 HRS**